

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
08 పేజీలు గురువారం 30 నవంబర్ 2023 www.navatelangana.com

నేడే పోలింగ్

- భవితవ్యాన్ని నిర్ణయించనున్న ఓటర్లు
- 5:30 గంటల నుంచే మాక్ పోలింగ్
- 28,66,575 మంది ఓటర్లు
- 3635 పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు





అసెంబ్లీ ఎన్నికల గాను నేడు పోలింగ్ జరగనుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో ఒకేసారి పోలింగ్ నిర్వహించనున్నారు. ఉమ్మడి జిల్లాలోని 28,66,575 మంది ఓటర్లు ఉండగా, 3635 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. పోలింగ్‌కు అధికారులు అన్ని ఏర్పాటు చేశారు. ఉదయం ఐదున్నర గంటల నుంచే మాక్ పోలింగ్ నిర్వహించనున్నారు. ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జరగనుంది. అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ పోలింగ్ సిబ్బంది ఇప్పటికే వచ్చి ఉన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహించనున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నారు.

నవతెలంగాణ -మిర్యాలగూడ

పోలింగ్ కేంద్రం నుంచి 200 మీటర్ల వరకు ఎవరు కూడా గుమ్మి కూడకుండా ప్రతిష్ట సిఆర్పిఎఫ్ కేంద్ర బలగాలతో ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రం బయట అభ్యర్థుల పేర్లు ఫొటో వారి కేటాయించిన గుర్తులను డిస్‌ప్లేగా అతికించారు. ఆయా పార్టీల అభ్యర్థులకు ఏజెంట్లను నియమించనున్నారు. సమస్యాత్మక అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు. అనారోగ్యంతో ఉన్నవారు, నడవలేని వారి దివ్యాంగుల వారిని పోలింగ్ కేంద్రాలకు చేర్చేందుకు ప్రత్యేకంగా వాహనాలు ఏర్పాటు చేశారు. పోలింగ్ సజావుగా సాగేందుకు ఎన్నికల అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు. పోలింగ్ ముగిశాక కట్టుదిట్టమైన భద్రతతో ఈవీఎం మిషన్లను ఆయా జిల్లా కేంద్రాల్లో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములకు తరలించనున్నారు. డిసెంబర్ 3న కౌంటింగ్ జరిపి ఫలితాలు వెల్లడించనున్నారు.

ఉమ్మడి నల్గొండ జిల్లాలో 3635 పోలింగ్ కేంద్రాలు

ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 నియోజకవర్గాల్లో 28,66,575 మంది ఓటర్లు ఉండగా,మొత్తం 3635 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఇందులో నల్గొండ జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో 1868 కేంద్రాలు, సూర్యాపేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో 1201 కేంద్రాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో రెండు నియోజకవర్గాలలో 566 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఇందులో అత్యధికంగా సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గంలో 326 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. అతి తక్కువగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి నియోజకవర్గంలో 257 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. నల్గొండ ▸ మిగతా 7లో...



ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

- అడిషనల్ సీపీ తరుణ్ జోషి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఓటర్లు తమ ఓటు హక్కును ప్రలోబాలకు గురికాకుండా, సద్వినియోగం చేసుకోవాలని రాచకొండ అడిషనల్ సీపీ తరుణ్ జోషి అన్నారు. బుధవారం ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో నేడు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొబైల్ ఫోన్ వెంట తెచ్చుకోవద్దన్నారు. సొంత వాహనాలలోనే ఓటు వేసేందుకు ▸ మిగతా 7లో...



పోలింగ్‌కు సర్వం సిద్ధం

- జిల్లాఎన్నికల అధికారి ఆర్‌వి.కర్ణన్

నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్లగొండ జిల్లాలోని ఆరు నియోజకవర్గాల పరిధిలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ తెలిపారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 516 క్రిటికల్ పోలింగ్ బూత్‌లు ఉన్నాయని, వీటి వద్ద పటిష్టమైన సాయుధ బలగాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ నిర్వహణ ఉంటుందన్నారు. అదేవిధంగా 14వేల మంది సిబ్బంది పోలింగ్ విధుల్లో పాల్గొంటారని అన్నారు. ప్రజలు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలన్నారు. అన్ని రాజకీయపార్టీల వారు శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని కోరారు. ఆయన వెంట మిర్యాలగూడ ఆర్‌వో చెన్నయ్య, డీఎస్పీ వెంకటగిరి ఉన్నారు.



డీఆర్‌సీ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-దేవరకొండ

శాసనసభ ఎన్నికల సందర్భంగా దేవరకొండ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్‌ను బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ సందర్శించారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ, ఈవీఎంల పంపిణీ ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల సిబ్బందికి, పోలింగ్ కేంద్రాలలో కావలసిన సౌకర్యాలు భోజనాలు, తాగునీరు వసతి కల్పించాలని సూచించారు. ఆయన వెంట రిటర్నింగ్ అధికారి శ్రీరాములు, వివిధ మండల ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సామగ్రి పంపిణీ



నవతెలంగాణ-చండూరు

నేడు జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేసినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కే దామోదర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మునుగోడు నియోజకవర్గంలో మొత్తం 2,52,648 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 307 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో ఐదు మహిళా పోలింగ్ కేంద్రాలు, ఐదు మోడల్ పోలింగ్ కేంద్రాలు, ఒకటి యూత్ పోలింగ్ కేంద్రం, ఒకటి వికలాంగులకు పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నియోజక వర్గంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు. నియోజకవర్గాన్ని 30 రూట్లుగా విభజించి ఒక్కోరూటుకు ఇద్దరు సెక్టార్ అధికారులను నియమించామన్నారు. ఈ ఎన్నికల్లో 307 మంది పోలింగ్ అధికారులు,307 మంది అదనపు పోలింగ్ అధికారులు, 614 మంది ఓపీఓలు వీరితో పాటు 71 మంది అధికారులు సూక్ష్మ పరిశీలకులుగా విధులు నిర్వహించనున్నారని తెలిపారు. 55 సమస్యాత్మక కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఇద్దరు డీఎస్పీలు, ఆరుగురు సీఐలు, పదిమంది ఎస్ఐలు, 150 మంది పోలీస్ సిబ్బందితో పాటు 700 మంది పారామిలటరీ పోలీస్‌లతో పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

- పోలింగ్ కేంద్రాలకు తరలిన ఈవీఎంలు ఎన్నికల సిబ్బంది
- నేడు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్
- ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీరాములు

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 310 పోలింగ్ బూతులలో 2,,51,622 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు కావలసిన ఈవీఎం లు, ఎన్నికల సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తరలించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీరాములు అన్నారు. నేడు పోలింగ్ సందర్భంగా బుధవారం స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిఆర్ సి సెంటర్ నుండి పోలింగ్ కోసం తరలించే ఎన్నికల సిబ్బంది వెళ్లే బస్సులను ప్రారంభించారు. ఎన్నికల నిర్వహణను పగడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 13 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 310 పోలింగ్ కేంద్రాలలో714 మంది పి ఓ, ఏపీవో లతోపాటు మరో 714 మంది ఓ పి ఓ లు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు .31 రూట్లలో 25



ఆర్టీసీ బస్సులు, మరో 18 స్కూల్ బస్సులు, 36 తుఫాన్ వాహనాలు ఎన్నికల రవాణాకు ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. 85 అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించి గుర్తించినట్లు తెలిపారు. 110 మంది వెబ్ కాస్టింగ్ సిబ్బంది ,77 మంది మైక్రో అబ్జర్వర్లు, 13షాడో ఏరియా గుర్తించినట్లు తెలిపారు, 500 మంది పోలీస్ సిబ్బంది, 260 మంది కేంద్ర బలగాలు, 10 సిఐలు,15 మంది ఎస్సైలు ఎన్నికల బందోబస్తులో పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలకు సామగ్రి తరలింపు

నవతెలంగాణ-మిర్యాలగూడ

పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్తున్న పోలింగ్ సిబ్బంది మిర్యాలగూడః మిర్యాలగూడ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు 261 పోలింగ్ స్టేషన్లకు మిర్యాలగూడ డస్రిబ్యూషన్ సెంటర్ ద్వారా పోలింగ్ సామాగ్రితో పోలింగ్ సిబ్బంది, అధికారులు తరలివెళ్లారు. పోలింగ్ సామాగ్రి పంపిణిని ఆర్‌వో చెన్నయ్య ఆధ్వర్యంలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో 2,91,891 మంది ఓటర్లు ఉండగా వీరిలో 1,11,455 మంది మహిళలు, 1,19,911 మంది పురుషులు,5 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా 111 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. 288 పోలింగ్ బూత్‌ల పరిధిలో 118 బూత్‌లలో వెబ్కాస్టింగ్ నిర్వహణ ఉంటుందని, 4? పోలింగ్ బూత్‌లలో మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు తెలిపార. 80 రూట్లలో 58 బస్సుల ద్వారా పోలింగ్ సామాగ్రి, సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తరలించినట్లు తెలిపారు. ఉదయం 5.980గంటలకు పోలింగ్ కేంద్రాల్లో మాక్ పోలింగ్ ఉంటుందని, ఆయా పోలింగ్ బూత్‌ల పరిధిలో ఏజెంట్లు ఉదయం 5గంటలకే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. రాజకీయ పార్టీల వారు ఎన్నికల కమీషన్ నిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు. నియోజకవర్గ పరిధిలో ఎక్కడైనా డబ్బు, మద్యం, ఇతర బహుమతులు పంపిణీ చేసినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు.



కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-పెద్దవూర

మండల పరిధిలోని నాయినవాని కుంటలో బీజేపి మండల ప్రధాన కార్యదర్శి కొట్టె కోటయ్య యాదవ్ ఆధ్వర్యంలో పది యాదవ కుటుంబాలు, అదేవిదంగా బీఆర్ఎస్‌కు చెందిన మరో పది యాదవ కుటుంబాలు మలిదశ ఉద్యమ కారులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాసికర్ల వినయ్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూన్ రెడ్డి రాఘవరెడ్డి, ఉపసర్పంచ్ వాసికర్ల విక్రమ్ రెడ్డి అధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి సాధరముగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వి కర్ణన్

నవతెలంగాణ-నకిరేకల్

నేడు జరుగనున్న శాసన సభ సాధారణ ఎన్నికల కు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అర్.వి. కర్ణన్ తెలిపారు. బుధవారం ఆయన నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ ఆండ్ రిసెప్షన్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 30 న జరుగనున్న పోలింగ్ కు డిస్ట్రిబ్యూషన్ ఆండ్ రిసెప్షన్ సెంటర్‌లలో ఈవియంలు, పోలింగ్ మెటీరియల్ పంపిణీ నిర్వహిస్తున్నట్లు, పోలీస్, సెక్టార్ అధికారులు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సాధారణ ఎన్నికల నిర్వహణ పై తీసుకోవలసిన చర్యలు, జాగ్రత్తలపై సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు.ఓటింగ్ ప్రక్రియ సజావుగా సాగడానికి, ఓటర్‌లు తమ ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించు కునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. పంపిణీ కేంద్రాల ద్వారా ఎన్నికల సామాగ్రి చేయడం జరుగుతుందని ఎన్నికల విధులలో పాల్గొని సిబ్బంది అధికారులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 144 సెక్షన్ అమలు లో ఉన్నట్లు, 5 గురికి మించి గుమి కూడ వద్దని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రతిక్షణం అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సాధారణ పరిశీలకులు కె.బాల సుబ్రహ్మణ్యం, పోలీస్ పరిశీలకులు విజయ్ సింగ్ మీనా, ఎస్‌పి అపూర్వ రావు, నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు ఉన్నారు.

విస్తృత ద్వైమాస పత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం తెలుగు విభాగం, అనంతుడు ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మోత్కూరి శ్రీనివాస్ సంపాదకత్వంలో వెలువడిన ద్వైమాస పత్రికను మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ కె అరుణప్రియ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పత్రిక సంపాదకులు మోత్కూరి శ్రీనివాస్ మాట్లాడుతూ తన నాన్న అనంతాచార్యుల ఆశయం మేరకు ఈ పత్రికను కొనసాగిస్తున్నానని అన్నారు. తెలుగు సాహిత్యం సామాజిక సాంస్కృతిక అంశాలను విస్తృతంగా చర్చించే వేదిక అన్నారు. ఎంజియులో ఉన్న తెలుగు, ఆంగ్ల, సామాజిక శాస్త్రాల విభాగాల విద్యార్థులు, అధ్యాపకులు, ఔత్సాహిక పరిశోధకులు కవులు సామాజిక స్పృహ కలిగిన వ్యాసాలను కవితలను, కథలను పంపవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది భీమార్జున్ రెడ్డి, డా. చింత శ్యాంసుందర్, గంగాధర్ నరసింహ, డా మేతరి ఆనంద్, డా మద్దిరాల సత్యనారాయణ రెడ్డి, అనిత పాల్గొన్నారు.

ఎన్నికల పోలింగ్‌కు సర్వంసిద్ధం

రిటర్నింగ్ అధికారి శంషుద్దీన్

నవతెలంగాణ-చింతపల్లి

దేవరకొండ నియోజకవర్గంలో చింతపల్లి మండలంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు రిటర్నింగ్ అధికారి శంషుద్దీన్ తెలిపారు. దేవరకొండ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. నియోజకవర్గం మొత్తంలో 310 పోలింగ్ బూతులకు గాను,31 రూట్లలో ఎన్నికల సామాగ్రిని పంపించమన్నారు. ఈ నేపథ్యంలో చింతపల్లి మండలంలో 42064 మంది ఓటర్లు ఉండగా, అందులో పురుషులు21,160, స్త్రీలు20,902, థర్డ్ జెండర్స్ 2 వారి ఓటు హక్కు వినియోగించుకునేందుకు చింతపల్లి మండలంలో 50 పోలింగ్ స్టేషన్లు సిద్ధం చేశామని ఆయన తెలిపారు. ఎన్నికల విధుల్లో భాగంగా 50 మంది ప్రిసైడింగ్ అధికారులు, 50 మంది ఏపీఓలు, 100 మంది ఓపిఓ లు విధులు నిర్వహించనున్నారు. పోలింగ్ కోసం 50 ఈవీఎంలు అందుబాటులో ఉంచామని ఆర్ .ఓ తెలిపారు. మండలంలో 6రూట్లలో 40 ప్రాంతాలలో 50 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, బయట వీడియో కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు, అవాంఛనీయ సంఘటనలు ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి బుధవారం ఈవీఎంలు, ఓటర్ లిస్ట్, ఇతర సామాగ్రిని అందించి, అలాగే ఆయా ప్రాంతాలకు చేరుకునేందుకు వాహనాలను ఏర్పాటు చేశామని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
గురువారం | నవంబర్ 30, 2023 | www.navatelangana.com

ఎన్నికల సక్రమంగా నిర్వహించేందుకు అన్ని చర్యలూ తీసుకున్నాం

● కలెక్టర్ వెంకట్రావు

నవతెలంగాణ-తుంగతుర్తి

జిల్లాలో నాలుగు నియోజకవర్గాలకు సంబంధించి నేడు నిర్వహించనున్న సాధారణ ఎన్నికల కోసం అన్ని రకాల చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెంకట్రావు తెలిపారు. బుధవారం తుంగతుర్తి మండలకేంద్రంలోని ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించి తగు ఏర్పాటును పరిశీలించిన అనంతరం మాట్లాడారు.పోలింగ్ చిట్టి లేదని



ఎవరూ అధైర్యపడొద్దన్నారు.12 రకాల గుర్తింపు కార్డులను ఎన్నికల సంఘం గుర్తించిందని, ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు.పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు, వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేశామన్నారు.జిల్లాలో నాలుగు నియోజకవర్గాలకు సంబంధించి 1201 పోలింగ్‌స్టేషన్లను ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించడంతోపాటు వృద్ధులకు సైతం ప్రత్యేక ఏర్పాట్లు కల్పించాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాలను ముందుగానే గుర్తించి వాటికి తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.పోలింగ్‌కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉందన్నారు.ఎవరైనా ఎన్నికల నియమాలను ఉల్లంఘించినట్టయితే వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు.ఎన్నికల నిర్వహణను పరిశీలించేందుకు మైక్రోఅబ్జర్వర్లను, వెబ్‌కాస్టింగ్‌ను ఉపయోగించామని తెలిపారు.ఈవీఎం యంత్రాలను ఉదయం ఐదు గంటలకే మాక్ పోలింగ్ నిర్వహించాలని అధికారులకు తెలిపారు.ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ నిర్వహించాలని తెలిపారు. ఎక్కడైనా ఈవీఎంల మొరాయిస్తే అధికారుల దృష్టికి తీసుకెళితే వెంటనే సరి చేస్తామన్నారు .ఎన్నికల నిర్వహణ నిమిత్తం సెక్టోరియల్ ఆఫీసర్లను నియమించామని తెలిపారు.ఎన్నికల సిబ్బందిని ఈవీఎం యంత్రాలతో తమకు కేటాయించిన పోలింగ్‌కేంద్రాలకు వారికి రక్షణగా పోలీస్ బందోబస్తు నియమించామని తెలిపారు.ఓటర్లను ప్రలోభ పెట్టడానికి ఎవరైనా ప్రయత్నించినట్టు తమ దృష్టికి వస్తే వారిపై కేసులు పెడతామన్నారు. తమకు కేటాయించిన రూట్ అధికారులు రూట్ మ్యాప్ చెక్ చేసుకుని ఈవీఎంలతోపాటు సెక్టోరియల్ అధికారి,పీఓ, పోలింగ్ సిబ్బంది, పోలీసులు కలిసి ఎవరికి కేటాయించిన పోలీస్‌స్టేషన్లకు సిబ్బందిని పంపుతున్నట్లు తెలిపారు. పోలింగ్ అనంతరం ఈవీఎంలను స్ట్రాంగ్‌రూమ్‌లకు తరలించేంతవరకు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఎన్నికల నియమావళి అమలులో ఉన్న దృష్ట్యా ప్రతి ఒక్క రాజకీయ పార్టీ సమన్వయం పాటించి ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని ఏడు మండలాలలో ఎన్నికల సంబంధించిన అన్ని ఏర్పాటు చేశామని రిటర్నింగ్ అధికారి జగదీశ్వర్‌రెడ్డి బుధవారం తెలిపారు.పోలింగ్ సిబ్బందికి ఎన్నికల నిర్వహణ,సామగ్రిని పంపిణీ చేశామన్నారు.ప్రశాంతంగా నిర్వహించడానికి



హుజూర్‌నగర్‌లో..

కావాల్సిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.నియోజకవర్గం పరిధిలోని ఏడు మండలాలలో 308 పోలింగ్‌స్టేషన్లు ఏర్పాటు చేశామని తెలిపారు.308 మంది బీఎల్‌ఓలను నియమించామన్నారు.369 పోలింగ్‌ఆఫీసరు, 369 ఏపీఓలు, 738 మందిని ఏర్పాటు చేశామన్నారు.55 బస్సులు, 35 ఇతర వాహనాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.యోజకవర్గ పరిధిలో 120684 పురుష ఓటర్లు,1,26,890 మహిళ ఓటర్లు ,మరో 18 ఇతరులు మొత్తం 247,592 మంది ఓటర్లు ఉన్నారన్నారు.

ఆత్మకూర్‌ఎస్‌లో ఎన్నికల ఏర్పాట్లు

ఆత్మకూర్ఎస్ :సార్వత్రిక ఎన్నికల కోసం అధికారులు తగిన ఏర్పాట్లను చేశారు.ఆత్మకూరుఎస్ మండలంలో మొత్తం 51 పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది మంగళవారం సాయంత్రానికి పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నట్టు అసిస్టెంట్ఎన్నికల రిటర్నింగ్ అధికారి సీహెచ్ కృష్ణయ్య తెలిపారు. మండలంలోని మొత్తం 30 గ్రామాలకుగాను 51 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశామన్నారు.ఒక్కో పోలింగ్‌కేంద్రానికి ఒక ప్రొసిడింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రొసిడింగ్ ఆఫీసర్,ఇద్దరు అదనపు పోలింగ్ అధికారులను నియమించామని తెలిపారు. వెయ్యి ఓటర్లకు పైగా ఉన్న పోలింగ్‌కేంద్రాలు ఇద్దరు పోలింగ్ అధికారులతో పాటు అదనంగా మరో పోలింగ్ అధికారిని ఏర్పాటు చేశామన్నారు.అదేవిధంగా 51 పోలింగ్‌కేంద్రాలను 51 మంది బీఎల్ఓలు పని చేయనున్నట్లు తెలిపారు.మండలంలో ఐదు సెక్టోరియల్ రూట్లు ఏర్పాటు చేసి రూట్‌కో సెక్టోరియల్ అధికారిని నియమించినట్టు తెలిపారు. మండలంలోని ఐదు రూట్లలో నగేష్ ,రవికుమార్ ,రామారావు, దివ్య, మౌనిక, లను ఎంపిక చేసినట్లు తెలిపారు.ఆత్మకూర్ ఎస్ మండలంలో మొత్తం 42685 ఓట్లు ఉండగా ఇందులో పురుషులు 21330 మహిళలు 21355 ఓట్లు ఉన్నాయన్నారు.పోలీసులు సీఐ, ఇద్దరు ఎస్సైలు, 112మంది సిబ్బంది, విధులు నిర్వర్తిస్తారన్నారు.

పోలింగ్‌స్టేషన్లకు తరలివెళ్లిన ఎన్నికల సిబ్బంది

నవతెలంగాణ-తుంగతుర్తి

నేడు జరగనున్న సాధారణ ఎన్నికల్లో భాగంగా నియోజకవర్గంలోని తొమ్మిది మండలాలకు సంబంధించిన గ్రామాలకు బుధవారం ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన ఈవీఎం యంత్రాలతో పాటు ఎన్నికల సామగ్రితో పటిష్ట పోలీసుబందు మధ్య ఎన్నికల సిబ్బంది వాహనాలలో తరలివెళ్లారు. తుంగతుర్తి ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో తుంగతుర్తి నియోజకవర్గ ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో సిబ్బంది తమ ఎన్నికల సామగ్రిని తీసుకొని తమ కేటాయించిన గ్రామాలకు తరలివెళ్లారు.ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ పోలింగ్‌సెంటర్లలో పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు.పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య ఎన్నికల సిబ్బంది వాహనాలలో తరలివెళ్లారు.





పోలింగ్‌కేంద్రాలకు చేరుకున్న ఎన్నికల సామగ్రి

నవతెలంగాణ-చివ్వెంల

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గురువారం జరగనున్న ఎన్నికల కోసం అధికారులు బుధవారం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. మండలకేంద్రంతో పాటు మండలవ్యాప్తంగా ఉన్న పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు, ఇతర సామగ్రిని చేర్చడంలో పోలీస్ అధికారులు తగు జాగ్రత్తలు తీసు కుంటున్నారు. మండలవ్యాప్తంగా ఉన్న 47 పోలింగ్‌కేంద్రాలకు ఈవీఎం లతో అధికారులు చేరుకున్నారు.మండలవ్యాప్తంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.



ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఏర్పాట్లు పూర్తి

● ఎస్పీ రాహుల్‌హెగ్డే

నవతెలంగాణ-కోదాడరూరల్

నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగే విధంగా పూర్తి చేశామని ఎస్పీ రాహుల్‌హెగ్డే అన్నారు.పట్టణంలోని బాలాజీనగర్‌లోని సివిల్ సప్లై మార్కెట్ గోడౌన్ వద్ద ఏర్పాటుచేసిన స్ట్రాంగ్‌రూమ్‌ను ఆయన పరిశీలించారు. పోలీసు సిబ్బందికి ఎన్నికల దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఎన్నికలు సజావుగా జరిగే విధంగా పూరి చేశామన్నారు.జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో 30 సమస్యాత్మక గ్రామాలను గుర్తించామని తెలిపారు.వాటిపై ప్రత్యేకతలు పర్యవేక్షణ, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ చేస్తున్నట్టు తెలిపారు.కోదాడ నియోజకవర్గంలో మొత్తం 296 పోలింగ్‌కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.మొత్తం ఓటర్ల సంఖ్య 2,41,554 తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్టు తెలిపారు.నియోజకవర్గంలో సమస్యాత్మక మండలాలుగా మునగాల, నడిగూడెం,మోతె, చిలుకూరుగా గుర్తించామన్నారు.ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. నియోజకవర్గవ్యాప్తంగా 3500 మంది పోలీసుసిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సిబ్బంది ఇందులో పాల్గొంటున్నట్టు తెలిపారు. ఆయన వెంట పోలీస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని జాగ్రత్తలు పాటిస్తున్నాం

● ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-తుంగతుర్తి

నేడు జరుగుతున్న సాధారణ ఎన్నికలకు సంబంధించి నియోజకవర్గంలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తుంగతుర్తి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి,అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి తెలిపారు.బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.నియోజకవర్గంలో 9 మండలాల్లో 2,55017 ఓటర్లుగా నమోదయ్యాయని తెలిపారు. ఎన్నికల నిమిత్తము సజావుగా నిర్వహించేందుకు సిబ్బందిని తగు శిక్షణ ఇచ్చామని తెలిపారు. నియోజకవర్గంలో 326 పోలింగ్‌స్టేషన్లు ఏర్పాటు చేశామని, అందులో 106 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించి వాటికి అదనపు పోలీస్‌భద్రత కల్పించామని తెలిపారు. 326 మంది ప్రొసీడింగ్ ఆఫీసర్లుగాను మరో 326 మందిని అసిస్టెంట్ ప్రొసీడింగ్ ఆఫీసర్లుగా 652 మందిని ఓపీఓలుగా నియమించినట్టు తెలిపారు.ఇందుకోసం 407 సీయూయూనిట్స్, మరో 407 బీయూ యూనిట్స్, 456 వీవీప్యాట్ యూనిట్స్ కేటాయించామని తెలిపారు. 37 మందిని సెక్టోరియల్ ఆఫీసర్గా నియమించడంతో పాటు మైక్రోఅబ్జర్వర్ వెబ్‌కాస్ట్ సిబ్బందిని కూడా నియమించామన్నారు. 102 వాహనాల్లో ఎన్నికల సిబ్బందిని తరలిం చామన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎన్నికల అధికారి యాదగిరిరెడ్డి,డీటీ హరిశ్చంద్రప్రసాద్‌పాల్గొన్నారు.

పోలింగ్‌కేంద్రాలకు తరలివెళ్లిన సిబ్బంది

తుంగతుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా నేడు జరగనున్న సాధారణఎన్నికల నిమిత్తం అధికారులు కేటాయించిన పోలింగ్‌కేంద్రాలకు వాహనాలలో ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన ఈవీఎం యంత్రాలతో తరలివెళ్లారు.వారికి రక్షణగా పోలీస్‌సిబ్బంది కూడా తరలివెళ్లారు. అంతకుముందు తమకు కేటాయించిన ఈవీఎంలను సరిచేసి చూసుకోవడంతో పాటు ఇతర ఎన్నికల సామగ్రిని సరిచేసుకుని తమ వెంట తీసుకెళ్లారు. పోలీసులు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ విధించారు.



తాటికొండ రామనర్సింహారెడ్డి మృతి బాధాకరం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యురాలు మల్లులక్ష్మీ

నవతెలంగాణ-నేరేడుచర్ల

స్వాతంత్ర్యసమరయోధుడు, రాజకీయ కురువృద్ధుడు, నేరేడుచర్ల మాజీఎంపీపీ తాటికొండ రామనర్సింహారెడ్డి(99)మృతి బాధాకరమని సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ అన్నారు.బుధవారం రామ నర్సింహారెడ్డి మృతి చెందగా ఆమె సందర్శించారు. పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు.నేరేడుచర్ల మున్సిపాలిటీలోని పాత నేరేడుచర్ల గ్రామానికి చెందిన తాటికొండ రామనర్సింహారెడ్డి చిన్నప్పటి నుండి రాజకీయాల్లో ఉంటూ పేద ప్రజలకు తన శక్తివంచన లేకుండా పనిచేశారన్నారు. నేరేడుచర్ల సర్పంచ్‌గా, మొట్టమొదటి ఎంపీపీగా పని చేశారని తెలిపారు. మార్కెట్‌కమిటీ చైర్మెన్‌గా పనిచేసిన చరిత్ర ఆయనకు ఉందన్నారు.నిస్వార్థంగా పనిచేస్తూ తనకంటూ సొంతిండ్లు కూడా లేకుండా నీతిగా,నిజాయతీగా పని చేశారన్నారు.ఆయన నీతి, నిజాయతీ భవిష్యత్‌తరాలకు ఆదర్శంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లునాగార్జున్‌రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గసభ్యులు పారేపల్లి శేఖర్‌రావు, కొలిశెట్టి యాదగిరిరావు,ఏకలక్ష్మీ, పట్టణకార్యదర్శి కొదమగుండ్లనగేశ్, సిరికొండ శ్రీను,యానాల సుశీల, నీలరామ్మూర్తి, కుంకు తిరుపతయ్య, ఆనెగంటిమేనయ్య, పాతూరు శ్రీనివాసరావు, కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత,ఎడ్ల సైదులు, సట్టు శ్రీను పాల్గొన్నారు.

లిఫ్ట్ ఆపరేటర్లకు నెలజీతం అందజేసిన బోగాల శివారెడ్డి

నవతెలంగాణ-చింతలపాలెం



లిఫ్ట్ ఆపరేటర్లకు నెల జీతాన్ని ఆదర్శ ఫెర్టిలైజర్ మేళ్లచెరువు బోగాల శివారెడ్డి అందజేశారని లిఫ్ట్ కమిటీసభ్యులు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ శివగంగా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు దగ్గర లిఫ్ట్ ఆపరేటర్ జీతాల విషయంలో కొన్ని ఇబ్బందులు కారణంగా లిఫ్ట్ నడవడం లేదన్నారు.లిఫ్ట్ ఆపరేటర్ జీతాలు వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలుసు కొని స్పందించిన శివారెడ్డి ఆపరేటర్లకు నెలజీతం రూ.30వేలు అందజేశారన్నారు. వేతనం అందజేసిన శివా రెడ్డికి రైతుల తరపున ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు.అనంతరం సన్మానించారు.

నోటు చుట్టే.. ఓటు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

గత ఎన్నికలలో స్వచ్ఛందంగా అభ్యర్థిని పరిశీలించి ఓటు వేసే పరిస్థితి ఉండేంది. ఇప్పుడు నోటు చుట్టే ఓటు అనే చందంగా ఓట్లు కొనుక్కునే పరిస్థితి అభ్యర్థులు వచ్చారు.మండలంలో అంత ఎంతో ఉత్కంఠంగా గత రెండు రోజుల నుండి ఎదురుచూస్తున్నారు. ఐదేండ్ల నుండి ఎన్నికల కోసం ఎదురు చూసిన నాయకులకు కొంతమందికి నిరాశ ఎదురైందని పలువురు చోట లీడర్లు చర్చించుకుంటున్నారు. రెండు పార్టీల నాయకులు కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఓటర్లను కాపాడుకోలేక గత పది రోజుల నుండి సతమతమవుతున్నారు. ఓటర్ నా వైపు ఉన్నారు అంటూ తీసుకుపోయి అభ్యర్థుల దగ్గర మెప్పు కోసం కండువాలు కప్పితే మరుసటి రోజు మీకు మేము తక్కువ కాదు అని అదే వ్యక్తికి మరో పార్టీ కండువా వేసి గ్రామాల్లో ప్రచారాలకు తిప్పుకుంటున్నారు. లీడర్లు ఒక పార్టీలో కచ్చితంగా ఉంటారని ప్రశ్నిస్తున్న పరిస్థితి. అసలు గెలిచిన అభ్యర్థి గెలిచిన పార్టీలో ఉండటం లేదు. మేము సామాన్య ఓటర్లను ఎవరు కూలి ఇస్తే వారి కండువా కప్పుకొని వారి వెంట వెళుతున్నామని వింత సమాధానాలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ బీఆర్‌ఎస్ ,బీజేపీ ప్రచారాలకు 300 రూపాయలు ఇవ్వడంతో అన్ని పార్టీలకు వెళుతున్నారు .ఓటు మాత్రం ఎవరికి ఇస్తారు ఎవరికీ అంతుచిక్కని పరిస్థితి.

ఇది అంతా ఒక ఎత్తు అయితే ప్రచారం గడువు ముగియడం గ్రామాల్లో ఓటుకు ఎంత పంపిణీ చేయాలని పార్టీలు లెక్కలు వేసుకుంటూ ఓటర్ లిస్టు పట్టుకొని టిక్కులు పెట్టుకుంటున్నారు. ఒక పార్టీ నాయకులు గ్రామాల వర్గాల ఉండటంతో డబ్బులు పంపిణీ మాకు ఇవ్వాలంటే మాకు ఇవ్వాలని లేకుంటే ఓటర్లు అందరికీ డబ్బు చేరవని ఎప్పటినుండో డబ్బు కోసం కాపు కాసుకుని ఉన్నారని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు .ఇప్పటికే ప్రధాన పార్టీలో బైక్ ర్యాలీలు, చేయడం లీడర్లను కొనడం, సమావేశాలకు వాహనాలు సమకూర్చుకోవాలని తరలించడం ఖర్చులకు డబ్బులు రాసుకొని డబ్బులు తెచ్చుకోవడం, కొందరికి లెక్కల్లో తీసివేతలు, కూడికలు తేడాలు వచ్చి చేసుకున్న పరిణామాలు ఉన్నాయి. ఇంకా ఓటర్ డబ్బు పంపకం మిగలడంతో నేను అంటే నేను అని బడా చోటా లీడర్లు పోటుపడుతున్నారు .ఏదేమైనా పంపకాలు జోబుల్లో పెట్టుకొని లీడర్లు ఎక్కువ ఉండటం గత 20 రోజుల నుండి అటు ఇటు రెండు పార్టీలు కండువాలు



వేసుకున్న వారిని ఇరు పార్టీలు పక్కన పెట్టి పరిస్థితికి వచ్చారని చోటా రాజకీయ నాయకులు బహిరంగనే చర్చించు కుంటున్నారు. ఏదేమైనా గ్రామాల్లో ఓటర్లకు డబ్బు పంపిణీ చేయాలని రాజకీయ నాయకులు ఓటర్ లిస్టు పట్టుకొని తలలు వాసేలా ఆలోచన పడ్డారు. చివరికి పంపకాలు ఎలా జరుగుతాయో చూడాలని ఓటర్లు ఎంత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రధాన పార్టీలు బీఆర్‌ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ధన బలం, ప్రజాబలం ఉండడంతో ఓటర్లు ఎవరు ఇచ్చినా తీసుకొని వేసేవారికి వేస్తాం అనే చందంగా ఉంది .ఓటర్ల నాడి పసిగట్టని అభ్యర్థులు గెలుపు ఓటమి డిసెంబర్ 3వరకు వేచి చూడాల్సిందే.

ఎన్నికలకు సర్వం సిద్ధం

- పోలింగ్ నిర్వహణకు పటిష్టభద్రత
- సమస్యాత్మక కేంద్రాలపై గట్టి నిఘా
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో ఎన్నికలకు సర్వం సిద్ధం చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్ అన్నారు.బుధవారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్, తుంగతుర్తి నియోజకవర్గ డిస్ట్రి బ్యూషన్‌కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ సందర్భంగా హుజూర్ నగర్‌కు 29 రూట్లు ఏర్పాటు చేసి 38 పెద్దబస్సులు, 17 చిన్నబస్సులు,కారులు 35, ఆటోలు 176 అలాగే 3 కంటేనర్స్ మొత్తం 269 ఏర్పాటు చేసామని చెప్పారు.అలాగే కోదాడకు 25 రూట్లు ఏర్పాటు చేశామని, పెద్దబస్సులు 28, చిన్నబస్సులు 28, కార్లు 28, ఆటోలు 190, కంటేనర్స్ 3, మొత్తం 277 ఏర్పాటు చేశామని తెలిపారు. సూర్యాపేటకు 24 రూట్లు ఏర్పాటు చేసి పెద్ద బస్సులు24, చిన బస్సులు 24, కార్లు 24,ఆటోలు 166 మొత్తం 238 ఏర్పాటు చేయనైనదన్నారు.తుంగతుర్తికి 34 రూట్లు ఏర్పాటు చేసి పెద్దబస్సులు 34, చిన్న బస్సులు 25, కార్లు 34, ఆటోలు196,కంటేనర్స్ 3 మొత్తం 292 ఏర్పాటు చేశామని జిల్లా అంతటా 1076 వాహ నాలు ఏర్పాటు చేశామన్నారు.నాలుగు నియోజక వర్గాలలో పీఓ,ఏపీఓ,ఓపీఓలు 4804 తో పాటు రిజర్వ్ 903 మంది మొత్తం 5772 మందిని ఎన్నికల విధులకు నియమించామన్నారు. 1201 కేంద్రాలకు గాను 2979 బీయూలు, 1508 సీయూలు, వీవీప్యాట్స్ 1695 కేటాయించామన్నారు.జిల్లాలోని అర్హులైన 16739 మంది వికలాంగులకు 1201 పోలింగ్ కేంద్రాలలో 728 ప్రాంతాలలో 708 వీల్‌చైర్స్ అందుబాటులో ఉంచాని, అలాగే 728 మంది వాలంటరీస్ లను నియమించి సేవలందిస్తున్నామన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో గల 173 పోలింగ్ కేంద్రాలలో రిజర్వ్‌తో మొత్తం 199 మందిని నియమించామని, అన్ని చోట్ల గట్టి నిఘాతో పాటు నిరంతరం పర్యవేక్షణ ఉంచామన్నారు.ప్రతివాహనానికి, సెక్టార్ అధి కారుల వాహనాలకు కూడా జీపీఎస్ సిస్టం అనుసంధానం చేయడం జరిగిందని, ఆయా నియోజక వర్గాలతో పాటు జిల్లా స్థాయిలోనూ పర్యవేక్షణ ఉంటుందన్నారు.జిల్లాలో 3500 మంది పోలీస్‌బృందాలు ఏర్పాటుతో పాటు పోలింగ్, కౌంటింగ్‌కు జిల్లా అంతటా పటిష్ఠ చర్యలు తీసుకోవడం జరుగుతుందనితెలిపారు.తదుపరి డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఎన్నికల విధులకు వెళ్లే సిబ్బంది తో మాట్లాడి మెటీరియల్‌ను పరిశీలించి సలహాలు, సూచనలు చేశారు.బుధవారం సాయం త్రానికే జిల్లాలోని నాలుగు నాలుగు నియోజకవర్గాల పరిధిలోని 1201 పోలింగ్ కేంద్రాలకు వాహనాల్లో సిబ్బందితో పాటు పోలింగ్ సంబంధించిన మెటీరియల్ అంతటిని పంపామన్నారు. హైదరాబాద్ నుండి ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి పోలింగ్ అనంతరం జిల్లా పరిధిలో ఆర్టీసీ ప్రయాణం ఉచితంతో పాటు హైదరాబాద్‌కు వెళ్లే సిబ్బందికి సాధారణ చార్జెస్‌తో వెళ్లొచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, ఆర్డీఓ వీరబ్రహ్మాచారి, తహసీల్దార్లు, సెక్టార్అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





ఆలోచించి ఓటు వేయండి..

సీపీఐ(ఎం)ను గెలిపించండి.. ప్రలోభాలకు గురికాకండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా ఓటర్లు చైతన్యవంతులని ఆలోచించి అభ్యర్థులకు ఓటు వేయాలని సీపీఐ(ఎం)ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. .ఓటర్లు ప్రలోభాల గురి కావుద్దని, స్వచ్ఛమైన నాయకున్ని ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు వేసే ఓటు 1800 రోజులు ఐదు సంవత్సరాలు ప్రభావితం చేస్తుందని తెలిపారు. ఓటు ప్రజల భవిష్యత్తుకు సాంకే సాకేతమని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి జరగాలంటే చట్టసభలలో కమ్యూనిస్టుల పాత్ర అవసరమని తెలిపారు.



కమ్యూనిస్టులు లేకుండా జరిగే నిర్ణయాలు ఏకపక్ష నిర్ణయాలు జరుగుతాయని పేర్కొన్నారు. ప్రజల హక్కులు సాధించబడాలంటే కమ్యూనిస్టులను ప్రజలు గెలిపించాలని కోరారు. ఏ చరిత్ర లోనైనా పోరాడకుండా ఏ సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. ప్రతి పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర ఉందని పేర్కొన్నారు.ఒక ప్రజా ప్రతినిధి గెలిపిస్తే ఐదు సంవత్సరాలు అతను ప్రజల్ని సమస్యల నుండి బయటకి తీసుకొచ్చి గెలిపించాలి కానీ ఆ ప్రజలు అసమర్ధ పాలకుల వల్ల నాయకుల వల్ల ఓడిపోతున్నారని పేర్కొన్నారు. సీపీఐ(ఎం) గెలిస్తే ప్రజలే గెలుస్తారని తెలిపారు.ప్రజా సమస్యల పైన యాదాద్రి భువనగిరి జిల్లాలో పోటీ చేస్తున్న భువనగిరి శాసన సభ సీపీఐ(ఎం) అభ్యర్థి కొండమడుగు నరసింహ, మునుగోడు అభ్యర్థి నర్సిరెడ్డి, నకిరేకల్ అభ్యర్థి చిన్న వెంకులు ప్రజా సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, వారిని గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు.

నోట్లు అయిపోయాయి..ఇక ఓట్లే

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో విస్తృతంగా ప్రజలను ప్రలోభ పెట్టడానికి నోట్లు పంపిణీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. యువకులకు ప్రత్యేకమైన ప్యాకేజీ హామీలు ఇచ్చారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆయా అవార్డు ఇన్చార్జిలతో పాటు అభ్యర్థులు ప్రత్యేకంగా నియమించుకున్న వారితో డబ్బులు పంపకం జరిగినట్లు సమాచారం. రెండు రోజులుగా వివిధ పార్టీలు డబ్బులు పెద్ద ఎత్తున పంపకాలు చేసినట్లు తెలిసింది. ఒక పార్టీ తిరిగిన వారికి వేరే పార్టీ వాళ్లు వారి కుటుంబానికి డబ్బులు ఇవ్వడం లేదని ఒకరినొకరు శాపనార్థాలు పెట్టుకున్నారు. డబ్బుల కోసం రెండు రోజులుగా తెల్లవారుజాముల వరకు మహిళలు ఇంటి బయటనే వేచి కూర్చున్నారు. ప్రచారానికి స్థిర పడడంతో వివిధ మండల నాయకులను నేరుగా పోయి కలిసి ఓటింగ్ శాతం పెంచాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు.



ఉత్కంఠ

ఎవరు గెలుస్తారో అనే ఉత్కంఠత అభ్యర్థులతో పాటు వారి అనుచరులు ఉత్కంఠ గురవుతున్నారు. భువనగిరి ఆలేరు నియోజకవర్గం లో నువ్వా నేనా ఉండడంతో బుధవారం రాత్రి కంటి మీద కొనుక్కు లేకుండా పని చేశారు.

నాయకుడు కర్షకుడైతే..!

రాజకీయం వ్యవసాయ క్షేత్రం అయితే..

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఎంత పెద్ద ఉద్యోగం చేసినా.. ఎన్ని పదవులు ఉన్నా.. అందరికన్నా రైతన్నె మిన్న అని చెప్పుకోవచ్చు. ఎందుకంటే ఎన్ని నోట్ల కట్టలు ఉన్నా కడుపులోకి అన్నం ముద్ద పోకుంటే కష్టమే కదా. ఇప్పుడు అంతా రాజకీయ వాతావరణం నడుస్తోంది. లోతుగా పరిశీలిస్తే ఈ రెండు రంగాలను పోల్చుకుంటే నాయకుడు నాగలి పట్టిన రైతులా పనిచేస్తే మంచి అనే పంటే పండుతుంది.

నిస్సారమైన నేలైనా..రైతుకు ఫలితం ఉన్నఫలంగా రాదు. రాళ్లు, రప్పల నేలైనా తనకు అణువుగా మార్చుకుంటాడు. దుక్కి దున్ని విత్తనం వేస్తాడు. మొలకెత్తేదాకా వేచి చూస్తాడు. కలుపు మొక్కలు తీసి, ఎరువులు వేసి, నీరు పెట్టి కంటికి రెప్పలా రాత్రి, పగలు కాపాడుకుంటాడు. అతివృష్టి.. అనావృష్టి వెంటాడుతాయి. అయినా రైతు నాగలి పట్టడం మానడు. తనతో పాటు నలుగురి కడుపు నింపాలనుకుంటాడు.

నాయకుడు అదే పని చేయాలి..కర్షకునికి చేను అంటే ఎంత ఇష్టమో నాయకునికి తన నియోజకవర్గం పైన అంత మమకారం ఉండాలి. పంటకు తెగులు వస్తే రైతు గుండె తరుక్కుపోయినట్టే ప్రజలకు ఇబ్బందులు ఉంటే నాయకుడి హృదయం చెల్లించాలి. మీ పరిధిలో అక్రమాలు పెరిగితే మీకు కష్టంగానే అనిపించాలి. కలుపు మొక్కలా వాటిని తొలగించాలి. రక్షణ కోసం రైతు లాగానే ప్రజల కోసం మీరు పని చేయాలి. ఈ కృషి ఊరికే పోదు. భవిష్యత్తులో ఓటు అనే ఉత్పత్తి కోసం ఎరువులా పని చేస్తుంది. రైతులాగే మీరు పదవి కాలంలో అందరికీ మంచి చేయాలి.

ఆ నాగలి ఇందుకేనేమో...వేదికల మీద నాయకులకు నాగలిని బహుమతిగా ఇస్తూ ఉంటారు. ఓ ఫోటో దిగి పని అయిపోయిందనుకుంటారు. అలా కాకుండా దాంతో నాయకులు రాజకీయ క్షేత్రంలో 'వ్యవసాయం' చేస్తే సత్ఫలితాలు వస్తాయి. పొలాల్లోకి వెళ్లి దున్నకపోయిన అభివృద్ధి కోసం మీ మనసును 'సాగు' చేయండి. రైతు లాగే అందరికీ అన్నం పెట్టేందుకు కృషి చేయండి.

12 మంది చేతిలో 7122 చదరపు కిలోమీటర్లు..

ఉమ్మడి నల్లగొండ జిల్లా 1905 వ సంవత్సరంలో ఏర్పడింది. 2016వ సంవత్సరంలో మూడు జిల్లాలుగా యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, నల్లగొండ జిల్లాలుగా విడిపోయింది. ప్రస్తుతం దాదాపుగా 16, 18,416 మంది జనాభా ఉన్న నల్లగొండ జిల్లావిస్తీర్ణం 71 22 చదరపు కిలోమీటర్లు ఉంటుంది. 12 మంది శాసనసభ్యులు సాగు చేయాల్సిన నేల అంతగా విస్తరించి ఉంది. ఒక్కొక్క ఎమ్మెల్యే దాదాపుగా 1.5 లక్షల మంది ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలి. ప్రభుత్వ పథకాలు వారికి సక్రమంగా అందేలా చూడాలి.

ఓటుకు గుర్తింపు కార్డు తప్పనిసరి



- ఎపిక్ కార్డుతో పాటూ 2 రకాల గుర్తింపుకార్డులు ఓటుకు అనుమతి
- కలెక్టర్ ఆర్వి కర్ణన్

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

నేడు తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరుగనున్న ఎన్నికలలో ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఫొటో ఓటర్ గుర్తింపు కార్డ్(ఎపిక్ కార్డ్) కలిగి ఉండాలని, లేదా ప్రత్యామ్నాయంగా కింద తెలిపిన 12 రకాలలో ఏదైనా గుర్తింపు కార్డ్లు కలిగి వుండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రత్యామ్నాయ ఫొటో ధ్రువీకరణ పత్రాలు..

ఆధార్ కార్డ్, ఉపామీ జాబ్ కార్డు, బ్యాంకు, తపాలా కార్యాలయం జారీ చేసిన ఫొటోతో కూడిన పాస్ బుక్, కేంద్ర కార్మికశాఖ పథకం కింద జారీ చేసిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డ్, రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సెస్ కమిషనర్, ఇండియా (ఆర్జీఐ) నేషనల్ పాపులేషన్ రిజిస్టర్ (ఎన్పీఆర్) కింద జారీ చేసిన స్మార్ట్ కార్డు, భారతీయ పాస్ పోర్ట్, ఫొటో గల పెన్షన్ పత్రాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎసూలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు, కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ జారీ చేసిన (యుడిఐడి) యూనిక్ డిజెబిలిటీ గుర్తింపు కార్డును చూపి ఓటు వేయచ్చు అని తెలిపారు.

30న వేతనంతో కూడిన సెలవు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని కార్మిక శాఖ ద్వారా జారీ కాబడిన జీఓఆర్ టీ నెం 594, జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో గల అన్ని కర్మాగారములు, దుకాణములు, వాణిజ్య సంస్థలలో పనిచేయు కార్మికులకు ఈ నెల 30 (గురువారం)న వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని నల్గొండ ఉపకార్మిక కమిషనర్ ఎం రాజేంద్రప్రసాద్ తెలిపారు. అందరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు.

ఎక్కువ ఇచ్చిన వారికే ఓటు



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

వైపు ఓటర్ల నాడి దొరకక అభ్యర్థులు అయోమయానికి గురవుతున్నారు. మరోవైపు మాత్రం ఓటర్లు ఎవరు డబ్బులు ఎక్కువ ఇస్తే వారికే ఓటు అన్నట్టుగా ఉన్నట్టు తెలుస్తుంది.ఈ పార్టీ లేదు ఆ పార్టీ లేదు ఎవరు గెలిచి మమ్మల్ని ఉద్ధరించింది లేదు.ఎమ్మెల్యే పదవిని అడ్డం పెట్టుకొని వారు సంపాదించుకోవాల్సిందే అంటున్నారు. రాజకీయాలను వ్యాపారంగా మార్చేశారు. ఇప్పుడే కదా మాకు వారు డబ్బులు ఇచ్చేది అంటూ ఓటర్లు బహిరంగంగానే మాట్లాడుతున్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో ఇబ్బడి ముబ్బడిగా ఖర్చుపెట్టిన ఆయా పార్టీల అభ్యర్థులు సాధారణ ఎన్నికల్లో ఖర్చులు తగ్గించేశారు. ఉప ఎన్నికల్లో డబ్బుల ఆశకు అలవాటు పడ్డ ఓటర్లు ఎవరికి ఇస్తే వారికే ఓటు అన్నట్టుగా ఉంటున్నారు. గతంలో ఒక పార్టీ వారు మరో పార్టీ వారి గడప తొక్కేవారు కాదు.పార్టీ మీటింగ్ లకు సైతం పిల్చక పోతుండే. పైసలు పంచుడనేదే లేకపోతుండే. అప్పట్లో ఓటర్ కు పైసలు పంచితే తప్పు పట్టేవారు. మీడియా వాళ్లకు వార్తలు అయ్యేవి. ఇప్పుడు పైసలు పంచకపోతేనే ప్రజలు రోడ్లు ఎక్కే పరిస్థితి వచ్చింది. పైసలు ఇచ్చేవరకు ఓట్లు వేయమనే స్థాయికి ఓటర్లు వచ్చారు. అందుకు మునుగోడు ఉప ఎన్నికల్లో ఈ గ్రామ ప్రజలు రోడ్లెక్కి నిరూపించారు.ఇప్పుడు అప్పటి రోజులు పోయాయి.రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలకు ఊరు మహిళలు కలిసికట్టుగానే వెళ్తున్నారు.ఎవరిచ్చినా వద్దనడం లేదు. అన్ని పార్టీల అభ్యర్థుల కాడ డబ్బులు తీసుకుంటున్నారు.ఒక ఇంట్లో నాలుగు ఓట్లు ఉంటే సొంత పార్టీ అనుకున్న వారికి రెండుఓట్లు వేసి డబ్బులు తీసుకున్నందుకు అవతల పార్టీ వారికి చెరో ఒకటి చొప్పున వేస్తున్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి నుంచి పోటీ చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇదే పద్ధతికి పాల్పడినట్లు ఆరోపిస్తున్నారు.ప్రస్తుత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు నామినేషన్లు వేసిన అప్పటినుంచి ఓటర్లకు ఏమి ఇచ్చింది లేదు. లీడర్ ధర లీడర్‌కే క్యాడర్ ధర క్యాడర్ కే నిర్ణయించినట్టు ప్రచారం జరుగుతుంది. క్యాడర్ ను తన వెంట తిప్పుకొని జేజేలు కొట్టించుకున్నందుకు బూతుకు ఇంత అని ధర నిర్ణయించి ఇస్తున్నారు.

మునుగోడు నియోజకవర్గంలో స్త్రీ పురుషులతో కలుపుకొని మొత్తం 2,48,474 మంది ఓటర్లు ఉన్నారు. 39 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, సీపీఐ(ఎం)ల మధ్య చతుర్ముఖ పోటీ నెలకొంది. చతుర్ముఖ పోటీలో సైతం కాంగ్రెస్ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి,బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిలు నువ్వా నేనా అనే పరిస్థితుల్లో ఉన్నారు. ఎవరు గెలిచినా స్వల్ప మెజార్టీతో మాత్రమే బయట పడతారని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గా పోటీ చేసిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి 97006 ఓట్లు వచ్చాయి. బీజేపీ నుంచి పోటీ చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి 86697 వేల ఓట్లు పోలయ్యాయి.కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతికి23906 ఓట్లు పోలయ్యాయి.ఈ ఎన్నికల్లో గెలుపొందాల్సిన అభ్యర్థుకి సుమారుగా లక్ష ఓట్లు రావాల్సి ఉంటుంది.అందుకు అభ్యర్థులు పాట్లు పడక తప్పదు. ఓటర్లకు రూ.2వేల నుండి 3వేలకు ముట్టజెప్పుతున్నారు. డబ్బులు పంచినా ఓటు ఎవరికి వేస్తారో నేడు వేసే ఓట్లతోనే అభ్యర్థుల భవిత్యం ఆధారపడి ఉంది.



మద్యం బారుషాపుల మూసివేత

- ఎక్సైజ్ సీఐ టి.దీపిక

నవతెలంగాణ-ఆలేరుటౌన్

30 తేదీ శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఆలేరు ఎక్సైజ్ పరిధిలో 22 మద్యం షాపులు, రెండు బార్ షాపులు మూసివేసినట్లు ఆలేరు ఎక్సైజ్ సీఐ, టి. దీపిక తెలిపారు. బుధవారం స్థానికంగా ఆమె విలేకర్లతో మాట్లాడారు. జిల్లా స్థాయి ఉన్నత అధికారుల సూచన మేరకు, ఆలేరు, రాజపేట, మోటకొండూరు, తుర్కపల్లి, యాదగిరిగుట్ట మండలాల పరిధిలో అక్రమ మద్యం అమ్ముతున్న వారిని తనిఖీలు నిర్వహిస్తూ పట్టుకున్నట్లు పేర్కొన్నారు.. అక్రమమద్య అమ్ముతున్నట్లయితే ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఈనెల 28వ తేదీ సాయంత్రం ఐదు గంటల నుండి 30వ తేదీ పోలింగ్ ముగిసే వరకు మూయడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు రోజు ఒక రోజు వైన్ షాపులు, కల్లు దుకాణాలు, బార్ షాపులు మూసివేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు నందిని, మల్లేశం, కానిస్టేబులు సెమీ కుమార్, బాలరాజు, కానిస్టేబుళ్లు సిబ్బంది పాల్గొన్నారు.

అభ్యర్థుల అనుకూల, ప్రతికూల అంశాలు ఇవే

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం:
ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి చలమల కృష్ణారెడ్డి, సీపీఐ(ఎం)అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డి ల అనుకూల ప్రతికూల అంశాలు ఈ విధంగా ఉన్నాయి.

బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి
అనుకూల అంశాలు:
స్థానికుడు కావడం
గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన అనుభవం ఉండడం
ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు అమలు చేయడం
స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ఉండడం
బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు కలిసొచ్చే అవకాశాలున్నాయి.
ప్రతికూల:
ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత
సొంత పార్టీలో అసమ్మతి ఉండడం
స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు బిల్లులు రాక ప్రభుత్వంపై నిరసనతో ఉండడం

కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
అనుకూల అంశాలు:
బీఆర్ఎస్ ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకత కలిసొచ్చేది గా ఉంది.
కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉండడం
గతంలో ఎమ్మెల్యేగా గెలుపొందిన అనుభవం ఉండడం
ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం
విశేషంగా ప్రజాదరణ పొంది ఉండడం
ప్రతి కులాంశాలు
పదే పదే పార్టీ మారడం
స్థానికుడు కాకపోవడం
నియోజకవర్గ అభివృద్ధి పట్టించుకోకపోవడం
ప్రజా సమస్యలపై స్పందించకపోవడం
కార్యకర్తల ఫోన్ ఎత్తకపోవడం

బిజెపి అభ్యర్థి చలమల కృష్ణారెడ్డి
అనుకూల అంశాలు
స్థానికుడు కావడం
కాంగ్రెస్ పార్టీలో పరిచయాలు ఉండడం
టిక్కెట్ ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందని సానుభూతి ఉండడం
ప్రజాదరణ కలిగి ఉండడం
ప్రతి కులాంశాలు
బీజేపీ నుంచి పోటీ చేయడం
రాజకీయ అనుభవం లేకపోవడం
గతంలో ఎలాంటి ప్రజాప్రతినిధి కాకపోవడం

సీపీఐ(ఎం) అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డి
అనుకూల అంశాలు
40 ఏళ్లగా ప్రజా ఉద్యమాలు చేపడుతూ ప్రజలతో మమేకమై ఉండడం
స్థానికుడు కావడం
పరిచయస్తుడు కావడం
కార్మిక ఉద్యమాల్లో పరిచయాలు కలిగి ఉండడం
ప్రజాదరణ పొంది ఉండడం
ప్రతికూల అంశాలు
పేదల పార్టీ నుంచి పోటీ చేయడం
పెట్టుబడి లేకపోవడం

ఎన్నికలకు సర్వం సిద్ధం



తహసీల్దార్ మీరాబాయి
పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది
నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి
నేడు జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసీల్దార్ వీరా భాయ్ మున్సిపల్ కమిషనర్ కె.నరసింహారెడ్డి తెలిపారు.మండల వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు స్వేచ్ఛగా ఓట్లు వేసేందుకు సర్వం సిద్ధం చేసారు.బుధవారం ఎన్నికల సిబ్బంది జిల్లా కేంద్రాల నుంచి ఎన్నికల సామగ్రితో సాయంత్రానికే పోలింగ్ స్టేషన్‌లకు చేరుకున్నారు. ఆయా పోలింగ్ బూతుల్లో యంత్రాలను సర్దుకొని ఓటర్లకు సిద్ధంగా ఉంచారు. ఎలక్షన్ అధికారులు అన్ని ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ స్టేషన్ల వద్ద స్వాగత తోరణాలు కట్టారు. సుమారు 42 వేల 600 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకట్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

పట్నం వదిలి పల్లెలవైపు ఓటర్ల పరుగులు

బస్టాప్‌ల వద్ద ఆర్టీసీ బస్సుల కొరకు గంటల తరబడి ప్రయాణికుల ఎదురుచూపులు
ప్రయాణికులతో కిక్కిరిసిపోయిన బస్సులు
ఎన్నికల నిర్వహించిన ఎన్నికల నిర్వహణ కొరకు కేటాయించిన ఆర్టీసీ బస్సులు
నవతెలంగాణ-ఆలేరుటౌన్



30వ తేదీ గురువారం ఎన్నికలు జరగనుండడంతో పల్లెల వైపు హైదరాబాద్ (పట్నం) నుండి ఆలేరు పట్టణం మీదుగా ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలలో ప్రయాణికులు కిక్కిరిసిపోయి ప్రయాణించారు. ప్రయాణికులు బస్సుల కొరకు భువనగిరి, ఆలేరు బస్టాండ్లలో గంటల తరబడి వేచి చూడాల్సి వచ్చింది. ఆర్టీసీ బస్సులు ఎన్నికల నిర్వహణ కొరకు ప్రభుత్వం కేటాయించడంతో యాదగిరిగుట్ట, జనగామ, హనుమకొండ ,వరంగల్ పట్టణం మీదగా వెళ్లే ఇతర డిపోలకు చెందిన బస్సులు, ప్రయాణికులతో కిక్కిరిసి ప్రయాణించాయి. శాసనసభ ఎన్నికలు కావడంతో హైదరాబాద్ నుండి వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్ వెళ్లే బస్సులు ప్రయాణికులతో భువనగిరి, ఆలేరు, జనగామ స్టేజీలలో ఆపుతూ, మధ్య మధ్యలో స్టాపులు ఉన్నప్పటికీ, బస్సులలో ప్రయాణికులు ఫుల్లుగా ఉండడంతో డ్రైవర్లు ఆపకుండా ఆయా డిపోలకు చెందిన బస్సులు ఇతర చోట్ల ప్రయాణికులను వదిలేసి వెళ్లిపోయాయి. దసరా, సంక్రాంతి పర్వదినాలలో మాదిరిగా ఆర్టీసీ బస్టాండ్లలో ప్రయాణికులు వేచి చూడాల్సిన పరిస్థితి. ఎన్నికల పండగ వాతావరణం కనబడింది. ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో హైదరాబాద్ వరంగల్ మధ్య జాతీయ రహదారి వాహనాలతో రద్దీగా మారింది. బి బి నగర్ టోల్గేట్ వద్ద ట్రాఫిక్ స్తంభించింది. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా రిపేరుకున్న ఆర్టీసీ బస్సులు రిపేర్ చేయించి ,ఆర్టీసీ అధికారులు బుధవారం హైదరాబాద్ వరంగల్ మధ్య నడపాల్సి వచ్చిందని ఆర్టీసీ సిబ్బంది తెలిపారు. యాదగిరి గుట్ట నుండి ఆలేరు వైపు రావాల్సిన ప్రయాణికులు మధ్యలో రాయగిర్లో దిగి, బస్ కోసం వేచిచూసినప్పటికీ బస్సు ఆపకపోవడంతో బోనకేరికి వెళ్లి తిరిగి జనగామ, హన్మకొండ, ఆలేరుకు కావాల్సిన ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో డోర్ల వద్ద నిలబడి ప్రయాణించాల్సి వచ్చింది. మొత్తానికి ఎన్నికల పండగ వాతావరణం కనబడింది.



సాధారణ ఎన్నికలకు సర్వం సిద్ధం

నవతెలంగాణ-వలిగొండరూరల్
నేడు జరగనున్న సాధారణ శాసన సభ ఎన్నికలకు మండలంలోని 62 పోలింగ్ స్టేషన్లల్లో అన్ని ఏర్పాట్లతో సర్వం సిద్ధం చేశామని తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు . ఎన్నికల ఏర్పాట్ల సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని రాజకీయ పార్టీలు, నాయకులు, పార్టీ కార్యకర్తలు ఎన్నికల అధికారులకు సహకరించాలని, ప్రశాంతమైన వాతావరణానికి శాంతి భద్రలకు భంగం కల్గించే వారిపై ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకోవలసి ఉంటుందని హెచ్చరించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో సమస్యాత్మకంగా గుర్తించిన పోలింగ్ స్టేషన్లలో ముందస్తుగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని, అరూరులో అత్యధికంగా 6, పులిగిల్లలో 5 సీసీ కెమెరాలను కలుపుకొని మండల వ్యాప్తంగా 38 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. మండల వ్యాప్తంగా 47వేల 737 మంది ఓటర్లు ఉండగా అందులో పురుష ఓటర్లు 23 వేల 891 మంది, మహిళ ఓటర్లు 23వేల 846 మంది ఓటరు జాబితాలో నమోదై ఉన్నారు. మండల పరిధిలోని నర్సయ్యగూడెం గ్రామం పోలింగ్ స్టేషన్లో 388 మంది, గంగాపురం పోలింగ్ స్టేషన్లో అతి తక్కువ కేవలం 68 మంది మాత్రమే ఓటు హక్కు వినియోగించుకోనున్నారని, ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించడానికి 7 మంది రూట్ ఆఫీసర్లతోపాటు సుమారు 434 మంది ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్నారని, వృద్ధులకు, వికలాంగులకు, మహిళలు ఓటు హక్కు ను వినియోగించుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, అత్యవసర వైద్య సేవలు అందించడానికి వీసీడీ సిబ్బంది అందుబాటులో ఉంచామని, ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.

ఉత్తరాఖండ్ డెహ్రాడూన్‌లో జరిగే తైక్వాండో

నేషనల్ గేమ్స్‌కు హర్షవర్ధన్ ఎంపిక
నవతెలంగాణ-భువనగిరిరూరల్



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం మన్నేవారి పంపు గ్రామానికి చెందిన గంగాదేవి హర్షవర్ధన్ భువనగిరి పట్టణంలోని బచ్చన్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్నాడు. యాదాద్రి జిల్లా భువనగిరి మండలం నుండి అండర్ తైక్వాండో ఉత్తరాఖండ్ డెహ్రాడూన్‌లో జరిగే నేషనల్ గేమ్స్ కు ఎంపిక ఆయన సందర్భంగా మాస్టర్ కొండ రెడ్డి శ్రీకాంత్ , తల్లిదండ్రులు , గ్రామ సర్పంచ్ బోయిన పాండు , గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి మండలంలోని చీమల కొండూరు గ్రామానికి చెందిన ఆంజనేయులు ఇటీవలనే మృతిచెందగా , వారి కుటుంబానికి మంగ జమాల్ లక్ష్మీ జ్ఞాపకార్థం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్ దశదిన కర్మ కు 50 కిలోల లో బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు కృష్ణమూర్తి ఉపసర్పంచ్ నరసింహ, ఎల్లయ్య పోచయ్య, కనకయ్య కరుణాకర్ పాల్గొన్నారు.

దర్గాలో పూజలు

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పట్టణంలోని ప్రఖ్యాత "జామేలా బాహర్" దర్గా ఉర్సు ఉత్సవాల్లో భాగంగా సిరా ప్రైవేట్ లిమిటెడ్ ఎం. డీ. కోలన్ ప్రవీణ్ రెడ్డి , అడ్వకేట్ సామ రాజేందర్ రెడ్డి, చామల భానుచందర్ రెడ్డి ,చామల ఉదయ్ చందర్ రెడ్డి లు ఉత్సవ కమిటీ పెద్దలు మొహమ్మద్ మాజహర్ పాషా, అసిఫ్ మొహమ్మద్ సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో అవన్, ఆరిఫ్, అక్రమ్, అబ్దుల్లా, ముజీకర్, సమీర్, హబీబ్, అఖిల్, రిజ్వాన్, పల్లపు రాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
గురువారం | నవంబర్ 30, 2023 | www.navatelangana.com

నేడే పోలింగ్

మొదటిపేజీ తరువాయి...

జిల్లాలోని నల్గొండలో 284, మిర్యాలగూడలో 253 నకరికల్లు 35 దేవరకొండలో 310 మునుగోడులో 307 సాగర్లో 299, సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేటలో 271 కోదాడలో 296 హుజూర్నగర్ లో 308, తుంగతుర్తి లో 326, యాదాద్రి భువనగిరి జిల్లాలో బోనగిరి లో 257 ఆలేరులో 309 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నియోజకవర్గాల వారిగా ఓటర్లు, పోలింగ్ కేంద్రాలు

నల్గొండ నియోజకవర్గం
పురుష ఓటర్లు 1,19,434
మహిళ ఓటర్లు 1,24,972
ఇతరులు 54
మొత్తం 2,44,446
పోలింగ్ కేంద్రాలు...284

మిర్యాలగూడ నియోజకవర్గం..
పురుష ఓటర్లు 1,13,911
మహిళ ఓటర్లు 1,17,455
ఇతరులు 25
మొత్తం 2,31,391
పోలింగ్ కేంద్రాలు.. 263

నకిరేకల్.. నియోజకవర్గం
పురుష ఓటర్లు 1,24,668
మహిళ ఓటర్లు 1,25,876
ఇతరులు 4
మొత్తం 2,50,542
పోలింగ్ కేంద్రాలు 305

దేవరకొండ.. నియోజకవర్గం
పురుష ఓటర్లు 1,27,181
మహిళా ఓటర్లు 1,24,425
ఇతరుల 16
మొత్తం 2,51622
పోలింగ్ కేంద్రాలు 310

మునుగోడు నియోజకవర్గం
పురుష ఓటర్లు 1,26,223
మహిళలు 1,26,421
ఇతరులు 4
మొత్తం 2,52,648
పోలింగ్ కేంద్రాలు 307

నాగార్జున సాగర్ నియోజకవర్గం
పురుష ఓటర్లు 1,14,752
మహిళలు 1,18,640
ఇతరులు 20
మొత్తం 2,33,412
పోలింగ్ కేంద్రాలు..299

సూర్యాపేట నియోజకవర్గం
పురుష ఓటర్లు 1,15,628
మహిళలు 1,19,526
ఇతరులు 17
మొత్తం 2,35,221
పోలింగ్. కేంద్రాలు...271

కోదాడ నియోజకవర్గం
పురుష. ఓటర్లు.. 1,17,257
మహిళలు 1,21,017
ఇతరులు 15
మొత్తం 2,37,289
పోలింగ్ కేంద్రాలు..296

హుజుర్‌నగర్ నియోజకవర్గం
పురుష ఓటర్లు 1,13,056.
మహిళలు.. 1,17,299
ఇతరుల.. 4
మొత్తం 2,30,359
పోలింగ్ కేంద్రాలు 308

తుంగతుర్తి నియోజకవర్గం
పురుష ఓటర్లు 1,27,578
మహిళలు 1, 27,431
ఇతరుల 8
మొత్తం 2,55,017
పోలింగ్ కేంద్రాలు 326

భువనగిరి నియోజకవర్గం..
పురుష ఓటర్లు 1,05,404
మహిళలు 1,05,958
మొత్తం 2,11,362
పోలింగ్ కేంద్రాలు 257

ఆలేరు నియోజకవర్గంలో..
పురుష ఓటర్లు 1,16,708
మహిళలు 1,16,539
ఇతరులు 19
మొత్తం 2,33,266
పోలింగ్ కేంద్రలు 309



పోలింగ్‌కు వెళుతున్నారా..
వీటిలో ఏదో ఒకటి తప్పనిసరి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

నేడు పోలింగ్ కోసం ఓటర్లు దిగువ పేర్కొన్న 12 రకాల గుర్తింపు కార్డులలో దేనినైనా తీసుకెళ్లవచ్చు,ఫోటో ఓటర్ స్లిప్ ఓటింగ్ కోసం స్టాండ్-ఒంటరి గుర్తింపు పత్రంగా అంగీకరించబడదు.

1. ఆధార్ కార్డు
2.ఎపిక్ కార్డు(ఓటర్ ఐడి కార్డు)
3. పాస్‌పోర్టు
4. వాహనం నడపడానికి చట్టబద్ధమని చట్టబద్ధమైన అర్హత(డ్రైవింగ్ లైసెన్స్)
5. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం, పీఎస్‌యూలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీల ద్వారా ఉద్యోగులకు జారీ చేయబడిన ఫోటోతో కూడిన గుర్తింపు కార్డులు
6. బ్యాంక్,పోస్టఆఫీసు ఫోటోతో కూడిన పాసుబుక్ లు
7. పాన్ కార్డ్
8.ఎన్‌పీఆర్ కింద ఆర్.జీ.ఐ జారీ చేసిన స్మార్ట్ కార్డ్
9.౦ ఉపాధి హామీ చట్టం పాసుబుక్
10. కార్మిక మంత్రిత్వ శాఖ పథకం కింద జారీ చేయబడిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డ్
11. ఫోటో త కూడిన పెన్షన్ పత్రం
12.ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు జారీ చేయబడిన అధికారిక గుర్తింపు కార్డులు...ఓటర్ స్లిప్ తో పాటు పై వాటిలలో ఏదో ఒకటి గుర్తింపు కార్డు తీసుకెళ్లిన నిర్భయంగా మన ఓటును మనం వేసుకోవచ్చని ఎన్నికల అధికారులు తెలుపుతున్నారు.

ప్రలోభాలకు లొంగకుండా
ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

మొదటిపేజీ తరువాయి...

వెళ్లాలన్నారు. వివిధ పార్టీల అభ్యర్థుల కార్యకర్తలు 200 మీటర్ల దూరంలోనే క్యాన్వసి%శీ%గు, ఎన్నికల ప్రచారం నిర్వహించుకోవాలని సూచించారు. 200 మీటర్ల వరకు వాహనాల అనుమతి ఉంటుందని,100 మీటర్ల లోపు నుండే కాలినడకన పోలింగ్ కేంద్రాలకు వెళ్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ రాజేష్ చంద్ర, ఏసీపీ శివరాం రెడ్డి, సిఐలు, సురేందర్ రెడ్డి, రమేష్, ఎస్సై జి. వెంకట శ్రీను, 17 మండలాలకి చెందిన ఎస్ఐలు, ఎస్సై. సత్యనారాయణ,స్పెషల్ పోలీసులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల సందర్భంగా పాటిష్టమైన బందోబస్తు

ఎన్నికల సందర్భంగా ప్రతిష్టమైన బందోబస్తు కొరకు రాచకొండ పోలీసులు గట్టి చర్యలు తీసుకున్నారు. అవాంఛనీయ సంఘటన జరగకుండా స్థానిక పోలీసులతోపాటు స్పెషల్ పోలీస్ బృందాలు నియోజకవర్గ వ్యాప్తంగా 36 రూట్లు ఏర్పాటు చేశారు. అన్ని రూట్లలో పోలింగ్ స్టాపు బస్సులు ఏర్పాట్లు చేశారు. స్థానిక పోలీసులు మిల్ట్రీ బలగాలు ప్రొవిషన్ పోలీసులు ఉమెన్స్ పోలీసులు ఎన్నికల నిర్వహణలో పాల్గొననున్నారు. అడిషనల్ సీపీ,డిసిపి, ఏసిపి, సీఐలు, ఎస్ఐల , పోలీస్ అధికారుల పర్యవేక్షణలో ఎన్నికల నిర్వహణ జరగనుంది. ఆలేరు నియోజకవర్గం అటు జనగామ, ఇటు సిద్దిపేట, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలు హైదరాబాద్, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లాల సరిహద్దులు కలుపుకుని ఉండడంతో ఎన్నికలు సజావుగా జరిగేందుకు, నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 800 మంది పోలీసులు భద్రతా చర్యలలో విధులు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది.

పురుగుల మందు తాగిన బాలుడు మృతి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

పది రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన బాలుడు మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఎలికట్టే గ్రామానికి చెందిన పెరిక వినయ్ కుమార్(15) ఈ నెల 19న ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి తన తల్లిదండ్రులకు చెప్పాడు. దీంతో అతన్ని వెంటనే నల్లగొండలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో అడ్మిట్ చేయగా డాక్టర్ సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న బాలుని పరిస్థితి విషమించి బుధవారం మృతి చెందాడు. మృతుని తండ్రి పెరిక సుధాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని చిట్యాల ఎస్సై ఇరుగు రవి తెలిపారు.

కేసీఆర్ పథకాలతో.. బీఆర్ఎస్‌కు ఎదురుగాలి



- సంక్షేమ పథకాలు అందని వారే ఎక్కువ
- దళిత బంధు అందక తీవ్ర అసంతృప్తి
- డబుల్ బెడ్రూంల కోసం ఎదురు చూపులు
- బీసీ బంధుకు భారీగా దరఖాస్తులు..
- రుణమాఫీ కాక రైతన్నల అసహనం
- నూతన రేషన్ కార్డులు లేవు
- నూతన ఆసరా, ఒంటరి మహిళల పెన్షన్లు లేవు
- ఉద్యోగాల భర్తీ చేయకపోవడంతో యువత ఆగ్రహం
- కీలకం కానున్న నూతన ఓటర్లు
- బీసీ ఓటుర్లు కాంగ్రెస్ వైపు

నవతెలంగాణ-ఆలేరు

ఆలేరు నియోజకవర్గంలో ప్రధాన పోటీ కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యనే నెలకొంది. బీజేపీ నామామాత్రపు పోటీయే. కేసీఆర్ ప్రవేశపెట్టిన పింఛన్లు, డబుల్‌బెడ్రూం ఇండ్లు, రైతుబంధు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఉచిత విద్యుత్, రుణమాఫీ, దళితబంధు, దళితులకు మూడెకరాల భూమి లాంటి పథకాలతో కారు పార్టీ ధీమాతో ఉంది. శేత్రస్థాయిలో రుణమాఫీ, డబుల్‌బెడ్రూం ఇండ్లు, దళితబంధు, బీసీ బంధు, దళితులకు మూడెకరాలు భూమి లాంటి పథకాలు పట్ల అర్హులైనవారికి రాక తీవ్ర వ్యతిరేకత నెలకొన్నది. మిగతా పథకాలు రైతు బంధు, పింఛన్లు, రైతు బీమా లాంటి పథకాలు ఒకే కుటుంబంలో మూడు నాలుగు పథకాలు వస్తున్నవారున్నారు. ప్రతి వెయ్యి మంది ఓటర్లుకు 300 మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరిలో ఎకరం, అరెకరం ఉన్న చిన్న రైతులు రైతుబంధు పట్ల వ్యతిరేకతతో ఉన్నారు. ఐదెకరాల పైబడిన వారికీ ప్రభుత్వం పెద్ద మొత్తం లో రైతు బంధు ఇవ్వడం జీర్ణించుకోలేక పోతున్నారు. వీరిలో ఎక్కువ శాతం కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు గ్రామీణ ప్రాంతాల్లో 40నుండి 50శాతం గా ఉన్నారు.వీరు ఐదెకరాలు, 10ఎకరాలు ఉన్న పెద్ద రైతుల వద్ద కౌవులుకు తీసుకొని లేదా కూలికి వ్యవసాయం చేస్తున్నారు. కౌలు రైతులను ప్రభుత్వం గుర్తిచక పోవడం కూలీలకు ఉపాధి హామీ పనిదినాలు తగ్గిచడంతో వ్యతిరేకంగా ఉన్నారు. వీరిలో 150 మంది పథకాలు అందిన వారిలో 100 మంది వరకు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కూలీలకు 12000వేలు కౌలు రైతులకు ఎకరానికి 15000 వేలు వరి పంటకు 500బోనస్ ప్రకటించడంతో వీరి ఓట్లు గంపగుత్తగా కాంగ్రెస్‌కు పడనున్నాయి. హుజూరాబాద్ ఎన్నికల ముందు కేసీఆర్ ప్రభుత్వం దళిత బంధు ప్రకటిచడంతో పెద్దఎత్తున ప్రజల్లో చర్చ జరిగి బీసీ బంధు,మైనార్టీ బంధు ఎస్టీ బంధు లాంటి పథకాలు అనివార్యంగా కేసీఆర్ ప్రభుత్వం ప్రకటించింది.పెద్ద ఎత్తున ప్రజలు ఆశలు పెట్టుకొన్నారు. ఈపథకాలు కొందరికే అంది మెజార్టీ ప్రజలకు అందకపోవడంతో బీఆర్ఎస్ పథకాలు తలనొప్పిగా మారాయి. దళిత బంధు మండలంలోని ఒక గ్రామంలో పది మందికి మాత్రమే ఇచ్చారు. మండలాలలోని దళితులు అందరు బీఆర్ఎస్ పార్టీ పట్ల ఆగ్రహం తో ఉన్నారు. రుణమాఫీ దళితులకు మూడు ఎకరాల భూమి ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం కావడంతో బీఆర్ఎస్ పట్ల ఆగ్రహంతో ఉన్నారు. ఇలాంటి పరిస్థితితే బీసీ,ఎస్టీ, మైనారిటీ పథకాలు రాక అపార్టీ పట్ల విముకత ఏర్పడింది. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ వైపు మారుతున్నారు. రాష్ట్ర ఆవిర్భావం తరువాత నీళ్లు ,నిధులు, నియామకాల పట్ల ఆశతో ఉన్న ప్రజలకు, నిరుద్యోగులు ఉద్యోగ నోటిఫికేషన్లు అన్నీ విఫలం కావడంతో తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు.చేసిన పనులకు పంచాయతీలకు నిధులు రాక ప్రభుత్వంపట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు . కాళేశ్వరం ద్వారా నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు సాగు నీరు అందిస్తామన్న ఎన్నికల హామీ విఫలమవ్వడం, డబుల్ బెడ్రూం ఇండ్లు అందరికీ రాకపోవడం ,అధికార పార్టీ వారికే వచ్చాయని విమర్శలు తొమ్మిదేండ్లకాలంలో ఒక్క తెల్ల రేషన్ కార్డు ఇవ్వకపోవడం, నిరుద్యోగ యువతకు నోటిఫికేషన్లు భర్తీ చేయకపోవడం, నిరుద్యోగ భృతి ఇవ్వకపోవడం 58 ఏండ్లు నిండిన వారికి మూడేండ్లుగా వితంతువులకు పింఛన్లు మంజూరు కాకపోవడం తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.

నియోజకవర్గంలో 2,32,300ఓట్లు ఉండగా ఇందులో 40 సంవత్సరాల లోపు వారివి 1,20,000 ఓట్లు ఉన్నాయి. ఇందులో నూతన ఓట్లు 23 వేల ఓట్లు ఉన్నాయి. ఇందులో 90శాతం యువత కాంగ్రెస్ వైపే మొగ్గుచూపుతున్నారు మిగతా 97 వేల ఓట్లులో 60 శాతం మంది యువత కాంగ్రెస్‌కు ఓటు వేయడానికి ఆసక్తి చూపుతున్నారు. పథకాలు అందనివారు నిరుద్యోగ యువత సిపిఐ, తెలుగుదేశం మద్దతు తెలుపడం సీపీఐ(ఎం) పోటీలో లేకపోవడం, బీఎస్పీ స్ర్కూట్నీలో పోవడం కాంగ్రెస్‌కు విజయ అవకాశాలు ఏర్పడ్డాయి. కారు గుర్తు పోలివున్న రోడ్‌రోలర్ గుర్తుపై, రోటీమేకర్ గుర్తులపై స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉండటం కారు ఓట్లు చీలేలావున్నాయి. సీపీఐ బహిరంగంగానే ప్రచారం మద్దతు తెలుపుతుంది. మారిన నేటి పరిస్థితిలో అనేకమంది ఉద్యమ నాయకులు, ప్రజాప్రతినిధులు ,కాంగ్రెస్ పార్టీ గెలువనున్న అవకాశం ఉండడంతో కాంగ్రెస్ పార్టీలోకి మారుతున్నారు, బంగారు తెలంగాణ ఉద్యమ తెలంగాణ నాయకుల మధ్యన పైకి కనిపించక పోయినప్పటికీ అంతర్గతంగా ఎవరి మనసులో వారు కుమిలిపోతున్నారు. నేడు జరిగే ఎన్నికల్లో వీరు ఏ మేరకు నష్టం చేయనున్నారో వేచిచూడాలి.

ఉద్యమ సమయంలో ఉన్న అనేక మంది ఉద్యమకారులను పట్టించుకోకుండా మహేందర్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారంలో డబ్బులు సంపాదించాడని, తాము ఉద్యమ కాలంలో ఆస్తులు అమ్ముకొని ఉద్యమాన్ని నడిపామని ఆవేదనతో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలో ఇందిరమ్మ ఇండ్లు ,గృహజ్యోతి 200 యూనిట్ల కరెంటు ఉచితం, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం ,విద్యార్థులకు యువ వికాసం నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ లాంటి పథకాలపై ప్రజల్లో నమ్మకం ఏర్పడింది. గొంగిడి సునీత భర్త మహేందర్ రెడ్డి గనక పోటీలో ఉంటే గెలుపుకు అవకాశాలు ఉండేవని ఆ పార్టీ నాయకులు చర్చించుకుంటున్నారు. .నియోజకవర్గంలో ఎక్కువసార్లు ఓసీలు, ఎస్సీలు గెలుపొందారు. ఒకేసారి బీసీ అభ్యర్థిగా బిక్షమయ్య గెలుపొందారు. ఈసారి బీసీ అభ్యర్థి అయిన బీర్ల ఐలయ్యను గెలిపించుకోవాలని కాంగ్రెస్ కార్యకర్తలు బీసీలు, మైనార్టీలు ,ఎస్టీ ఎస్సీలతో పాటు ఓసీలు కూడా కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని అందుకే బీర్ల ఐలయ్య గెలవాల్సిందేనని వారు వారు చెబుతుండడం విశేషం. ప్రజల నాడి పట్టుకునే అవకాశం ఉన్న ఆర్టీసీ కండక్టర్స్ ను మందలించినా గాలి కాంగ్రెస్ వైపే ఉన్నదనే చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాలోనే కాంగ్రెస్ అభ్యర్థిగా అత్యధిక మెజార్టీ గొలుపొందినా ఆచర్య పాడాల్సిన అవసరంలేదుంటున్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కృషి చేయాలి

- జిల్లా ఎస్పీ కే అపూర్వరావు

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



తెలంగాణ రాష్ట్ర శాసనసభ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు సజావుగా, ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా పోలీస్ సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఎస్పీ అపూర్వరావు సూచించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కు ను వినియోగించేలా జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. బుధవారం నల్లగొండ పట్టణ కేంద్రంలోని యన్‌జి కళాశాల వద్ద ఈవియం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నందు కేంద్ర ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ విజయ్ సింగ్ మీనా తో కలిసి ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి, పార మిలటరీ బలగాలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అపూర్వరావు మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు ప్రశాంతం వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించుటకు ప్రతి ఒక్క పోలీస్ అధికారి, సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు. చెక్ పోస్టల వద్ద విధులు నిర్వహించే వారు, ప్రధానంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గల గ్రామాల్లో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టే డబ్బు, మద్యం పైన నిఘా పెట్టాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారు ఎవరైనా ఎన్నికల ఉల్లంఘనకు పాల్పడినట్లయితే తక్షణమే సంబంధిత అధికారులకు తెలపాలని అన్నారు. కేంద్ర ఎన్నికల పోలీస్ పరిశీలికులు విజయ్ సింగ్ మీనా మాట్లాడుతూ నేడు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఎన్నికల బందోబస్తులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. డిస్ట్రిబ్యుషన్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తరలించి, రేపు పోలింగ్ పూర్తయ్యాక సాయంత్రం ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్ కు తరలించే వరకు జాగ్రత్తగా ఉండాలి అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రాలను వదిలి వెళ్లరాదని అన్నారు.క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని, పోలింగ్ రోజున ఏవైనా సంఘటనలు జరిగితే వెంటనే పోలింగ్ అధికారికి తెలియజేయాలని తెలిపారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు..

ఎన్నికల వేళ శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్పీ అపూర్వరావ్ హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉన్నందున 5గురు కంటే ఎక్కువ గుమికూడరాదని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోబ పెట్టే డబ్బు, మద్యం ఇతర సంబంధిత వస్తువులు ఎవరైనా పంచితే వెంటనే సి.విజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేయుట కానీ, డయల్ 100కి సమాచారం ఇవ్వాలని తెలిపారు.



డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్‌ను సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ -హాలియా

నేటి సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బుధవారం హాలియ అనుముల ఐటిఐడీఆర్‌సి సెంటర్‌లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ ఆండ్ రిసెప్షన్ సెంటర్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, రిటర్నింగ్ అధికారి జె.శ్రీనివాస్ సందర్శించారు. అక్కడి పోలింగ్ మెటీరియల్ మరియూ పంపిణీ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల నిర్వహణపై తీసుకోవలసిన చర్యలు, జాగ్రత్తలపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు